TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

9440555990

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 306 సోమవారం 14-07-2025 పేజీలు : 06 వెల : 05/-

# ముగిసిన కోట అంత్యక్రియలు



**హైదరాబాద్ (మన వెలుగు) జూలై 13 :**సినీ ప్రముఖులు, అభిమానులు, కళాకారులు, కుటుంబ సభ్యుల అశ్రు నయనాల మధ్య ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు.అంతకు ముందు ఫిల్మ్‌నగర్‌లోని కోట శ్రీనివాసరావు నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర జరిగింది.ఇందులో సినీ ప్రముఖులతో పాటు అభిమానులు పాల్గొని కోటకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యుల సమక్షంలో పెద్ద మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు.
**ప్రధాని మోడీ నివాళి :-** అంతకు మందు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కోట శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపారు. సోషల్ మీడియా వేదికగా నివాళి అర్పించారు.. ‘ కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞకు గుర్తుండిపోతారు. తరతరాలుగా ప్రేక్షకులను తన అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో కూడా ఆయన ముందంజలో ఉన్నారు మరియు పేదలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి కృషి చేశారు. ఆయన కుటుంబానికి, అసంఖ్యాక అభిమానులకు నా సంతాపం. ఓం శాంతి’ అంటూ ట్వీట్ చేశారు ప్రధాని మోడీ.సుమారు 800 ల్లో నటించి మెప్పించిన కోట శ్రీనివాసరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఆయన ఆదివారం (జులై 13) ఉదయం ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కోట భౌతిక కాయాన్ని సందర్శించారు. నటుడికి ఘనంగా నివాళులు అర్పించారు.

# బీఆర్ఎస్ కన్నా యాక్టివ్ గా కవిత పాలిటిక్స్



**హైదరాబాద్ (మన వెలుగు) జూలై 13 :** భారత రాష్ట్ర సమితి కన్నా కవితనే ఇప్పుడు ఎక్కువగా వార్తల్లో హైలెట్ అవుతున్నారు. ప్రతి సమస్యపై స్పందిస్తున్నారు. ఇతరులు విమర్శించినా అది కవితకు మరింత ప్రచారం కల్పిస్తోంది. బీఆర్ఎస్ స్పందనలు మాత్రం పెద్దగా వెలుగులోకి రావడం లేదు. ఈ రాజకీయం తెలంగాణలో ఆసక్తికరంగా మారుతోంది.కవిత తాను బీఆర్ఎస్ లీడర్నని చెప్పుకుంటున్నారు కానీ జాగృతి పేరుతో సొంత రాజకీయం చేసుకుంటున్నారు. సొంతంగా ప్రజా ఉద్యమాలు చేపడుతున్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఏకంగా రైల్ రోకుకు పిలుపునిచ్చారు. నిజంగా ఆ రైల్ రోకో జరిగి ఉంటే కవిత బలం బయటపడేది. కానీ వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి సంబరాలు చేసి వాయిదా వేసుకున్నారు. అయితే ఇతర విషయాల్లో మాత్రం ఏమీ తగ్గడం లేదు. భద్రాచలం రామాలయ భూముల గురించి చంద్రబాబుకు లేఖ రాశారు.మహిళలకు డబ్బులు ఇస్తామన్న కాంగ్రెస్ హామీపై పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు. అందులో స్వయంగా పాల్గొన్నారు కూడా. ధర్నా చౌక్ దగ్గర ఎవరైనా ధర్నాలు చేస్తూంటే వెళ్లి మద్దతు పలుకుతున్నారు. కవితతో పోటీగా రాజకీయాలు చేయడంలో బీఆర్ఎస్ విఫలవుతోంది. కేటీఆర్ ప్రెస్ మీట్లు పెట్టి రేవంత్ ను తిట్టడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. ఏడాదిన్నర అవుతున్నా.. బీఆర్ఎస్ రోడ్డెక్కే ప్రయత్నం చేయడం లేదు. కవిత అందుకే.. బీఆర్ఎస్ కన్నా తానే ఎక్కువ పోరాటం చేస్తున్నానని చెబుతున్నారు.కవిత రాజకీయాలను ఎలా ఎదుర్కోవాలో బీఆర్ఎస్ కు అర్థం కావడం లేదు. ఆమె ..కేసీఆర్ కుమార్తె. అటూ ఇటూగా ఒక్క మాట అనలేరు. అందుకే ఎవరూ నోరు విప్పడం లేదు. కేసీఆర్ నుంచి ఓ డైరక్షన్ రావాలి. కేసీఆర్ ఇప్పుడు కవిత విషయంలో అసంతృప్తిగా ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలని అనుకోవడం లేదు. ఇది కవితకు మరింత బలం చేకూర్చేలా ఉంది.

# ఈనెల 26న సింగపూర్‌కు చంద్రబాబు బృందం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ టూర్ ఖరారైంది. ఈనెల 26 నుంచి ఐదు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనుంది చంద్రబాబు బృందం.అమరావతి రాజధాని నిర్మాణం.. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సింగపూర్‌కు వెళ్లనున్నారు సీఎం చంద్రబాబు నాయుడు. ఈనెల 26 నుంచి 30 వరకు సింగపూర్‌లో పర్యటించనుంది చంద్రబాబు బృందం. సింగపూర్‌లోని రాజకీయ, వ్యాపార వర్గాలతో సమావేశం కానుంది. నగరాల ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పనపై చర్చలు జరపనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు నారాయణ, నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు సింగపూర్ వెళ్లనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని సింగపూర్ ప్రభుత్వాన్ని కోరనున్నారు.2014లో అమరావతిని రాజధానిగా ప్రకటించాక.. క్యాపిటల్ సిటీ నిర్మాణం కోసం అప్పటి చంద్రబాబు ప్రభుత్వం.. సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చాక సింగపూర్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేసింది. 2024లో మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందాలను పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఇందుకోసమే చంద్రబాబు ఈనెల 26న సింగపూర్ వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు. అక్కడి ప్రభుత్వంతో, అధికారులతో చర్చలు జరిపి ఈనెల 30న ఏపీకి తిరిగిరానున్నారు చంద్రబాబు.

# పాశమైలారంలో మరో అగ్నిప్రమాదం



**సంగారెడ్డి (మన వెలుగు) జూలై 13:** జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారంలో మరోసారి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఇటీవల సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలి 44 మంది మరణించిన సంఘటన నుంచి ప్రజలు తేరుకోకముందే అదే ప్రాంతంలో మరో ప్రమాదం సంభవించడం స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది.ఈ మధ్య కాలంలో తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్నా.. పరిశ్రమల యజమానులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనే ఉన్నారు. ఇటీవల పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలి 44 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటన యావత్ రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అయితే ఈ ప్రమాదం నుంచి పూర్తి తేరుకోకముందే పాశమైలారంలో మరో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆదివారం ఉదయం ఓ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన కార్మికులు ఎక్కడిపనులు అక్కడే వదిలేసి వెంటనే బయటకు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు.ఆ తర్వాత వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేందుకు సహాయక చర్యలు చేపట్టింది. ప్రస్తుతానికైతే ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరిగలేదని కంపెనీ వర్గాలు తెలిపాయి.ఇండస్ట్రియల్ ఎరియాలో తరచూ అగ్ని ప్రమాదాలు జరగడంతో పరిశ్రమల్లోని భద్రతా చర్యలపై పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా కూడా అధికారులు భద్రతా చర్యలు చేపట్లేదని.. వీటిపై ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# తీన్మార్ మల్లనపై డీజీపీకి ఫిర్యాదు



**హైదరాబాద్ (మన వెలుగు) జూలై 13:** బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డీజీపీ ఆఫీస్‌కు వెళ్లి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై ఫిర్యాదు చేశారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేసి, జాగృతి కార్యకర్తలపై దాడి చేయించి, కాల్పులు చేయించిన ఘటనపై ఆమె ఈ ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. కంప్లైయింట్ ఇచ్చిన తర్వాత కవిత మీడియాతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ.. “నా పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న మీద కంప్లైంట్ చెయ్యడానికి డీజీపీ గారి ఆఫీసుకు వచ్చాను. మా జాగృతి కార్యకర్తలపై దాడి చేయించింది తీన్మార్ మల్లన్ననా? లేక ప్రభుత్వమా? అనేది తెలియాలి. దీని మీద సమగ్ర విచారణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.ఇవాళ ఇంత పెద్ద సంఘటన జరుగుతుంటే డీజీపీ ఆఫీస్‌కి రాకపోవడం అంటే దీని వెనక ప్రభుత్వం కూడా ఉందని మేం అనుకోవాల్సి వస్తుంది. అసలు తీన్మార్ మల్లన్న గన్‌మెన్స్ ఎందుకు షూట్ చెయ్యాల్సి వచ్చిందనేది తెలియాలి. మల్లన్న ఆదేశాలు లేకుండా గన్ మెన్స్ షూట్ చేయరు. మా కార్యకర్తలపైన కాల్పులు జరిపిన తీన్మార్ మల్లన్న గన్‌మెన్లను వెంటనే డిస్మిస్ చేయాలి. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఏ గన్ మెన్ కానీ, పోలీసులు కానీ కాల్పులు జరపలేదు. కానీ ఈ రోజు తీన్మార్ మల్లన్న గన్ మెన్స్ ఇలా కాల్పులు జరపడం బాధాకరం.” అని కవిత వెల్లడించారు.

# మూడు పార్టీల నోట అదే పాట



తెలంగాణ రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కింది. రాబోయే శాసనసభ ఎన్నికల కోసం మూడేళ్ల ముందు నుండే మూడు ప్రధాన రాజకీయ శక్తులు- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ౧ ఒకే రాగాన్ని ఆలపిస్తున్నాయి: "100 సీట్లు మావే!". అసలు 119 స్థానాలున్న రాష్ట్రంలో ముగ్గురూ మెజారిటీ సాధిస్తామంటూ ధీమాగా ప్రకటించడమంటే ప్రజలను ప్రభావితం చేయాలన్న ప్రయత్నమా? లేక వాస్తవ రాజకీయ శక్తిని చూపించే వ్యూహమా? ఇప్పుడు ప్రధాన ప్రశ్న అదే. అయితే ఇది ఇక 119 సీట్లే గల రాష్ట్రం కాదు. ఓటర్ల సంఖ్య పెరగడం, నియోజక వర్గాల మధ్య జనాభా అసమతుల్యత, రాజ్యాంగం లోని 2002 మూడవ షెడ్యూల్ (84వ సవరణ) ప్రకారం (2002లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా, 2001 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2026 వరకు స్తంభింప జేయ బడింది) 2026 తరువాత జనాభా లెక్కల ఆధారంగా తిరిగి నియోజక వర్గాల పునర్విభజన జరగవచ్చన్న అంచనాల నేపథ్యంలో తెలంగాణలో 153 నియోజకవర్గాలు ఉండే అవకాశంపైనే చర్చ మొదలైంది. కొన్ని అధికార పార్టీ నేతల ప్రకటనల ప్రకారం ఈ దిశగా కేంద్రం కూడా ఆలోచిస్తోందన్న సంకేతాలున్నాయి. 34 కొత్త నియోజకవర్గాలు వస్తే, సీట్ల సంఖ్యను దాటి అధిక మెజారిటీ సాధించడం రాజకీయ శక్తులకు మరింత ప్రాధాన్యం పొందిన లక్ష్యంగా మారుతుంది. ఈ నేపథ్యంలో "100 సీట్లు మావే" అన్న మాట ఒకప్పుడు ఊహా గానంగా కనిపించినా ౧ ఇప్పుడు అనేక పార్టీలు తమ రాజకీయ వ్యూహాల ఆధారంగా వాస్తవంగా తలపోస్తున్న అంచనాలుగా మారింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది మొదటి ప్రభుత్వం. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చెదరగొట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, యవతను ఆకర్షించే శైలితో పాలన సాగిస్తోంది. బడ్జెట్ పరిమితులు, కేంద్ర మద్దతు లేకపోవడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, హామీల అమలు విషయంలో మొదటి ఏడాదిలోనే స్పష్టమైన సంకేతాలు ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. పాఠశాలల పునర్నిర్మాణం (మనా ఊరు-మన బడి), విద్యుత్ సరఫరా, రైతు రుణమాఫీ, రైతు బందు మొదలైన వాటి అమలు ప్రారంభ దశలో ఉంది. అయితే గ్రామీణ స్థాయిలో పరిపాలన యంత్రాంగం సజావుగా నడవక పోవడం, రాజకీయ పదవుల నియామకాల్లో అసమతుల్యత ౧ వీటిపై అసంతృప్తి కూడా ఉంది. అన్నింటినీ మించి వివిధ జిల్లాలలో నేతల మధ్య ఆధిపత్య పోరు, అంతర్గత అసమ్మతులు, అసంతృప్తులు రాష్ట్ర నాయకత్వానికి మింగుడు పడని అంశాలుగా మారాయి.అయినప్పటికీ, కాంగ్రెస్‌కు లభించిన ప్రజాదరణ రాజకీయంగా మరింత గట్టి పడాలంటే ౧ అభివృద్ధి, సంక్షేమం, నియామకాల విషయంలో నిర్దిష్టత, పారదర్శకత ఉండాలి. అలాంటి ఫలితాలు కనబడితే ౧ రాబోయే 153 సీట్లపై 100కు పైగా గెలుపు" అనే ధైర్యానికి వచ్చే ఆశావాదం ఉంది. మరోవైపు, ఓటమిని ఎదుర్కొని మళ్లీ దూకుడు పంథా లోకి దిగిన బీఆర్ఎస్ పార్టీకి ఇది ఓగొప్ప ఆత్మ పరిశీలనా దశ. రాష్ట్రం ఆవిర్భవానికి కారక శక్తిగా గుర్తింపు పొందిన ఈ పార్టీ, 2014, 2018లో ఘన విజయాల తరువాత 2023లో అధికారాన్ని కోల్పోయింది. ఎన్నికల సమయంలో "మళ్లీ మేమే" అని చెప్పిన పార్టీ అధినేతకు ఈ ఫలితాలు తీవ్రమైన వ్యక్తిగత, రాజకీయ ఎదురుదెబ్బ. అధినేత తనయ జైలు పాలు కావడం, కేసీఆర్, కెటిఆర్, హరీశ్ రావులపై విచారణల పర్వాలు భారసాను నిత్యం కలవర పెడుతున్న అంశాలు. వీటికి ప్రతిస్పందనగా పార్టీలో నేతల మధ్య స్థాయిని మళ్లీ నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా ౧ గ్రామీణ స్థాయిలో ప్రజల్లో విస్తరించిన అసంతృప్తిని పరిష్కరించడమే ప్రధాన కర్తవ్యంగా మారింది. పునర్నిర్మాణంలో కేటీఆర్, హరీష్ రావు వంటి యువ నాయకత్వం పార్టీని నూతన దిశగా నడిపించాలనే శ్రమిస్తోంది. ఇది పూర్తిగా కార్యాచరణగా మారితే ౧ బీఆర్ఎస్ మరోసారి ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉంది. పైగా, పునర్విభజన వల్ల కొత్త నియోజకవర్గాల రాకతో గ్రామీణ ప్రాబల్యాన్ని మళ్ళీ సంపాదించేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఉంటుంది. అయితే ప్రజల్లో మళ్లీ విశ్వాసం పొందాలంటే, గత పాలన వైఫల్యాలపై స్పష్టమైన సమీక్ష, మార్పు ఉండాలి. లేకపోతే, "100 సీట్లు మాదే" అన్న నినాదం క్యాడర్ స్థాయిలో వినిపించినా, ఓటర్లను మోసగించ దగిన వాస్తవం కాదు. ఇక బీజేపీ విషయానికొస్తే, రాష్ట్రంలో ఇప్పటికీ ప్రాథమిక స్థాయిలో స్థిరమైన సామాజిక బలముండక పోవడం, నాయకత్వ నిర్దిష్టత లేకపోవడం సమస్యలు కావచ్చు. అయినా పార్టీ భావోద్వేగంతో నడుస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న స్థాయి, మోదీ నేతృత్వానికి ఉన్న ప్రజాదరణ, హిందుత్వ గణనీయత వంటి అంశాలతో రాష్ట్రంలో ప్రజా మద్దతు పొందే ప్రయత్నం కొనసాగుతోంది. మున్సిపల్, లోకసభ ఎన్నికలు, రాష్ట్ర శాసనసభ సాధారణ, ఉప ఎన్నికలు వంటి వాటిలో అనుకోని విజయాలతో పార్టీ ఆశావాదం పెరిగింది. బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి, ధర్మపురి అరవింద్ వంటి నేతల, రాష్ట్ర నూతన అధ్యక్షుని మధ్య సమన్వయ లోపం, సంఘటిత, సుస్థిర కమాండ్ లేకపోవడం, పల్లె ఓటర్ల వద్ద పార్టీకి స్పష్టమైన హామీలు లేని పరిస్థితి ౧ బీజేపీకి ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయి. కానీ, కేంద్ర పునర్విభజన దిశగా అడుగులు వేస్తే ౧ బీజేపీకి 34 కొత్త నియోజకవర్గాల్లో "కమల కదలిక" సృష్టించే అవకాశాన్ని చూపించవచ్చు. అదే సమయంలో ప్రాంతీయ సమస్యలకు పునాదులపై గళమెత్త గలిగితే ౧ కొత్త ఓటింగ్ బేస్‌ను సృష్టించేందుకు శ్రమించవచ్చు.ఇవన్నీ చూస్తే, మూడు ప్రధాన పార్టీలు ఒక్కొక్కటీ 100 సీట్లు అంటూ ప్రచారం చేస్తున్నప్పటికీ, ప్రజలు మాత్రం విభిన్నంగా ఆలోచిస్తున్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చని అనుభవం, ప్రాధాన్యత లేని అభ్యర్థుల ఎంపిక, నియోజకవర్గాల్లో ప్రజలకు కనిపించని నాయకత్వం వంటి అంశాలు గతంలో ఓటర్లను తీవ్రంగా నిరాశ పరిచాయి. ఇప్పుడు వారికి మాటలు కాదు, పని చేస్తేనే నమ్మకం. నియోజకవర్గ విభజన వల్ల వచ్చే మార్పులు, ప్రజాభిప్రాయ దిశలు ౧ అన్నింటికీ మించి ప్రజలకు అనుభవం ముఖ్యం. కొత్త సీట్లు రావడం ఒక రాజకీయ అవకాశమైతే ౧ ప్రజలకు ఇది ఓ కొత్త ఆశ. పాలన ఎలా ఉంటుందో, స్థానిక సమస్యల పరిష్కారం ఎటు పోతుందో అన్న అంచనాల ఆధారంగా ఓటింగ్ తీరును తీర్చిదిద్దే అవకాశం ఎక్కువ.అందుచేత, "100 సీట్లు మావే" అన్న నినాదం రాజకీయ నాయకులకు ధైర్యాన్ని నింపే మాట అయి ఉండొచ్చు. కానీ ప్రజలకు మాత్రం ఇది ఒకే మాట కాదు. వారికీ అవసరమైనది: ఆచరణలో మార్పు, పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో గమ్యం, నాయకత్వంలో నమ్మకం. 153 సీట్ల వేదికపైకి మారిన తెలంగాణ ఎన్నికల రాజకీయ యుద్ధంలో గెలుపు కేవలం నినాదాల ద్వారానే కాదు ౧ ప్రగతిశీల ప్రజానీకానికి తగిన నాయకత్వాన్ని ప్రతిబింబించగల విశ్వసనీయత ద్వారానే సాధ్యమవుతుంది.

# మౌన శిలలు...

## మానవ నాగరికతకు మూలస్తంభాలు

ఈ భూమి చరిత్రను అక్షరాలుగా వాచకంగా మోస్తూ, మౌనంగా పలికించే జీవన శిలలే రాళ్లు. ప్రకృతి వైవిధ్యానికి ఆధారంగా నిలిచే ఈ ఘన పదార్థాలు, భూమి ఆకృతిలో మౌలిక పాత్ర పోషించడమే కాక, మానవ నాగరికత నిర్మాణానికి మూల స్తంభాలుగా నిలిచాయి. ప్రతి సంవత్సరం జూలై 13న అంతర్జాతీయ రాక్ దినోత్సవంగా నిర్వహించబడే ఈ సందర్భంగా, శిలల ప్రాముఖ్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించి, వాటి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం. రాళ్లు అనేవి కొన్ని లక్షల నుండి కోట్ల సంవత్సరాల భూగర్భ ప్రక్రియల ఫలితంగా ఏర్పడిన సహజ ఘన పదార్థాలు. ఇవి భూమి లోపల నుండి వెలువడిన లావా చల్ల బడడం, వాతావరణం కారణంగా వేరు చేయబడిన అవశేషాల సమాహారం, లేదా అధిక ఉష్ణోగ్రత, పీడనాల వల్ల తాలూకు రూపాంతరాలే. భౌగోళికంగా రాళ్లను మూడుగా విభజిస్తారు ౧ ఆగ్నేయ శిలలు, అవక్షేప శిలలు, రూపాంతర శిలలు. ఈ శిలలు మనకు భూమి చరిత్రను పఠించ గలిగే ఆధారాలను అందిస్తాయి. శిలాజాల్లో దాగి ఉన్న పురాతన జీవరాశుల అవశేషాలు, శిలా చిత్రాలు, రాతి లిపులు మానవ పరిణామ క్రమానికి దృశ్య రూపంగా మారాయి. ఈ కారణంగా శిలాజ శాస్త్రం, భూగోళ శాస్త్రం, ఖనిజ శాస్త్రం వంటి అనేక శాస్త్రీయ శాఖల అభివృద్ధికి శిలలు ప్రాథమికంగా ఉపయోగ పడుతున్నాయి. నిర్మాణ రంగంలో శిలల ప్రాధాన్యత అత్యంత ప్రాచీనమైంది. హరప్పా, మోహెంజొదారో నుండి ఖజురాహో, ఎలోరా, మహాబలిపురం వరకు ౧ భారత దేశపు నిర్మాణ వారసత్వానికి శిలలే పునాది. ఆధునిక యుగంలోనూ గ్రానైట్, మార్బుల్, బసాల్ట్ వంటి శిలలు ఇళ్ల నిర్మాణం, వంతెనలు, రహదారులు, మెట్రో నిర్మాణాల్లో విస్తృతంగా వినియోగించ బడుతున్నాయి. ఒక అంచనా ప్రకారం, ప్రపంచ నిర్మాణ రంగంలో దాదాపు 60 శాతం వరకు ప్రకృతి శిలలు ఉపయోగించ బడుతున్నాయి. ఆర్థిక పరంగా శిలలతో కూడిన ఖనిజ సంపద ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగం. యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్ సర్వే గణాంకాల ప్రకారం, ప్రపంచ ఖనిజ మార్కెట్ విలువ సుమారు 1.5 ట్రిలియన్ డాలర్లు. భారత్‌లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గనుల పరిశ్రమ విలువ ?1.8 లక్షల కోట్లుగా నమోదైంది. బంగారం, వెండి, వజ్రాలు, రత్నాలు వంటి విలువైన ఖనిజాల ఎగుమతులు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదాయం రూపంలో తీసుకు వస్తున్నాయి. పరిశ్రమలలో సిమెంట్, గాజు, సిరామిక్, స్టీల్ తయారీ వంటి రంగాల్లో శిలలు ముడి సరుకులుగా కీలకంగా ఉంటాయి. వ్యవసాయ రంగంలో సున్నపురాయి వంటి శిలలు నేల ఆమ్లత్వాన్ని తగ్గించడంతో పాటు నేల సారాన్ని మెరుగు పరుస్తాయి. పర్యావరణ పరంగా, శిలల పొరలు నీటి వడపోతను నియంత్రిస్తూ భూగర్భ జల నిల్వలకు సహాయ పడతాయి. ఇది నీటి భద్రతకు కూడా మూలాధారంగా మారుతోంది. శిలలు కేవలం భౌతిక వనరులుగా మాత్రమే కాక, కళా వారసత్వానికి ప్రతీకగా కూడా నిలుస్తున్నాయి. భారతదేశ శిల్ప కళలో శిలలపై చెక్కిన దేవతా విగ్రహాలు, శిలా రూపాలు, ఆలయ నిర్మాణాలు ప్రపంచ కళా రంగానికి గర్వకారణంగా నిలిచాయి. యునెస్కో గుర్తించిన వారసత్వ క్షేత్రాలలో చాలా శిలా నిర్మాణాలే. రత్న శిల్పం, శిలాజ చిత్రలేఖనం వంటి కళారూపాలు భారత దేశానికే ప్రత్యేకమైనవి. ఒక్కో రత్నం ఒక తాత్విక భావనను, ఒక నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇటీవలి కాలంలో శిలల వినియోగం అనియంత్రితంగా పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 55 బిలియన్ మెట్రిక్ టన్నుల శిలలు తవ్వబడు తున్నాయి. ఇందులో అత్యధిక భాగం నిర్మాణ రంగం కోసం వినియోగించ బడుతోంది. ఈ విపరీత తవ్వకాలు భూమి వైవిధ్యాన్ని భంగపరిచే ప్రమాదం కలిగిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నియంత్రణలు లేవడం, అక్రమ మైనింగ్ పెరుగుతుండటం పర్యావరణాన్ని తీవ్రమైన ముప్పుకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ రాక్ దినోత్సవం మానవాళికి శిలా సంపదపై చైతన్యం కలిగించే సందేశంగా మారుతుంది. విద్యా సంస్థలు శిలాజాల ప్రదర్శనలు, వర్క్ షాప్‌లు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ వచ్చు. పాలకులు శిలా పరిరక్షణకు నిబంధనల రూపకల్పన చేయడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు మద్దతు ఇవ్వాలి. ప్రపంచంలోని ఐస్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో ప్రకృతి శిలా నిర్మాణాలను రక్షిత జియోపార్కులుగా అభివృద్ధి చేస్తూ వాటిని విద్య, పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుతున్నారు. భారత్ లోనూ ప్రస్తుతం రెండు గ్లోబల్ జియోపార్కుల ప్రాజెక్టులు యునెస్కో పర్యవేక్షణలో ప్రారంభ దశలో ఉన్నాయి. ఇవి భవిష్యత్తులో శిలా సంరక్షణకు ఆదర్శంగా మారే అవకాశం ఉంది. ఈ సమగ్ర దృష్టితో చూస్తే, శిలలు మన మౌలిక అస్తిత్వానికి మూలంగా ఉన్న శాశ్వత ఆధారాలే. అవి భూమి చరిత్రను తెలియజేసే మూగ వచనాలు, మన సంస్కృతికి ప్రతీకలు, మానవ అభివృద్ధికి మార్గదర్శకాలు. అంతర్జాతీయ రాక్ దినోత్సవం ఈ అర్థాలను గుండె నిండా గుర్తుచేసే సందర్భం. ఈ రోజును మనం ఒక పరివర్తనా దినంగా మార్చాలి - శిలలను కాపాడుదాం, అవగాహన పెంచుదాం, భవిష్యత్తును పరిరక్షిద్దాం. శిలలు... నిశ్శబ్దంగా మాట్లాడే భూమి జీవగాథలు. వాటిని అర్థం చేసుకుని, భవిష్యత్తు తరాలకు వినిపించేలా చేయడం మన బాధ్యత.

# గుత్తి కథలు కథా సాహిత్యానికి మూల స్తంభాలు

తెలుగు సాహిత్య చరిత్రలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో సామాజిక స్పందనను కేంద్రంగా చేసుకొని రచనా ధోరణిని అలవరచుకున్న అరుదైన రచయితల్లో గుత్తి రామకృష్ణ ప్రముఖులు. ఆయన ఒక కథకుడి గానే కాకుండా, పాత్రికేయుడు, ఉద్యమ కారుడిగా ప్రజల జీవితాల్లో మమేకమైన వ్యక్తి. కమ్యూనిస్టు ఆలోచనలకు ఆకర్షితుడై, రాయలసీమ ప్రాంతంలోని అణగారిన వర్గాల సంక్షేమాన్ని రచనల ద్వారా నిగూఢంగా ప్రతిబింబించిన ఆయన్ను అభ్యుదయ కథకుల కాంతివంతమైన ప్రదీప్తిగా పరిగణించవచ్చు. గుత్తి రామకృష్ణ 1915, జూలై 13న అనంతపురం పాత వూరు లో గుత్తి వెంకటప్ప, నారాయణమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసంపై విస్తృత సమాచారం లభించక పోయినా, ఆయన రచనలు, ఉద్యమాలలో పాల్గొనడం ద్వారా సమాజంపై ఆయనకు ఉన్న అవగాహన, బాధ్యత స్పష్టమవుతుంది. కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల ఆసక్తి, రాయలసీమలో పార్టీని స్థాపించడంలో పాల్గొనడం - ఇవన్నీ ఆయనలో ఉన్న సామాజిక స్పృహకు నిదర్శనం. ఆయన పాత్రికేయుడిగా చేసిన సేవలు, ఆ కాలంలో విలక్షణంగా నిలిచాయి. పత్రికా రచన ద్వారా ప్రజలలో చైతన్యం సృష్టించాలన్న తపన ఆయనకు ఉన్నది. ఆయన వ్రాసిన వ్యాసాలు సామాజిక అసమానతలపై ధీటుగా వ్యాఖ్యానించేవి. అన్యాయాలను విమర్శించడంలో, ప్రజల పక్షాన నిలవడంలో ఆయన నిబద్ధత స్పష్టంగా కనిపించేది. స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటీష్ హయాంలోనే స్వతంత్ర భారత్, ఆకాశవాణి పత్రికలకు జిల్లా సమస్యల గురించి వ్యాసాలు, వార్తలు వ్రాస్తూ ప్రజా సమస్యలను ప్రతిబింబింప జేసేవాడు. ప్రజాశక్తి, విశాలాంధ్ర, దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ఈనాడు, జనశక్తి, ఉజ్జ్వల, జనత మొదలైన పత్రికలకు తొలి విలేఖరిగా దాదాపు 70 సంవత్సరాలు పత్రికా విలేఖరిగా పనిచేశారు. భారత బంజార సంఘం ప్రోత్సాహంతో బంజారా పత్రికను అనంతపురం నుండి రెండేళ్లపాటు సంపాదకుడిగా ఉండి నడిపారు. జనప్రభ దినపత్రికకు కూడా సంపాదకుడిగా పనిచేశారు.స్వరాజ్య దీపిక, రాయలసీమ జాగృతి వంటి ముఖ్య తెలుగు పత్రికల్లో కూడా ఆయన రచనలు ప్రాచుర్యం పొందినవి. కథకుడిగా గుత్తి రామకృష్ణ చేసిన కృషి తెలుగు సాహిత్యానికి ఒక కొత్త దిశను చూపింది. ముఖ్యంగా రాయలసీమ గ్రామీణ జీవితం, ప్రజల కష్టనష్టాలు, వలసలు, ఆకలి తెగులు వంటి అంశాలు ఆయన కథల్లో ప్రధానంగా దృశ్యమాన మవుతాయి. ఆయన కథల్లో రాయలసీమ మాండలిక భాష, సామాజిక పరిస్థితుల చిత్తశుద్ధి ప్రతిబింబించేవి. హాస్యాన్ని ఆధారంగా చేసుకుని వ్యంగ్యాన్ని బలంగా ఉపయోగించి, తీవ్రమైన విషయాలపై పాఠకుల దృష్టిని సారించ గలిగారు. గుత్తి రామకృష్ణ తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా రాయలసీమలో, అభ్యుదయ భావజాల కథలకు దారితీసిన మార్గదర్శి రచయిత. ఆయన రాసిన కథలు, వ్యాసాలు అప్పటిదాకా కథలో కనిపించని శ్రమజీవుల జీవితాలను, సామాజిక అసమానతలను, వ్యవస్థ పట్ల తిరుగుబాటు ధోరణిని తీసుకు వచ్చాయి. ఇది ఆయన తరాన్ని దాటి, తరువాతి తరపు రచయితలపై స్థిరమైన ప్రభావాన్ని చూపింది. గుత్తి కథలు రాయలసీమను ఒక కథా సాహిత్య పీఠంగా తీర్చిదిద్దాయి. అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో రచనా అభిరుచితో ఉన్న యువతలో సామాజిక చైతన్యం కలిగించాయి. ముఖ్యంగా గ్రామీణ జీవితం, శ్రమజీవుల సమస్యలు, కులవ్యవస్థపై విమర్శత్మక దృష్టితో కథ రాయాల్సిన అవసరాన్ని గుత్తి కథలే నేర్పాయి. ఆయన రాసిన కథా సంపుటుల్లో "వలస బాట", "సీతమ్మ వీధిలో", "చీకటి రేఖ" ప్రత్యేక ప్రాధాన్యం గలవిగా నిలిచాయి. "వలస బాట"లో వలస కూలీల బాధలను మానవీయ కోణంలో ఆవిష్కరించారు. "సీతమ్మ వీధిలో" సామాజిక అసమానతలపై ధీటుగా వ్రాసిన కథలు పొందు పరిచారు. "చీకటి రేఖ" వంటి రచనల్లో రాజకీయ అవగాహన, శాసన సభల పై విమర్శాత్మక దృష్టి కనిపిస్తుంది. ఆయన కథల్లో మానవతా భావన, సామాజిక చైతన్యం, నైతిక విలువలపై నమ్మకం ప్రధానంగా ప్రతిఫలించాయి. అవి నాటకీయ సంభాషణలు కాని, అలంకారాలు కాని కాకుండా -% జీవితం పట్ల ఆయనకున్న అవగాహన, ప్రజల పట్ల ఉన్న ప్రేమ ప్రతిబింబించేవిగా ఉన్నాయి. వ్యాసకర్తగా ఆయన్ని విశ్లేషించినప్పుడు, ఆయన రచనల్లో భాష సరళంగా ఉంటూ కూడా భావంలో తీవ్రత కలిగి ఉంటుంది. ఆయన వ్యాసాల శైలి విమర్శాత్మకంగా ఉండేను గానీ, వ్యక్తిగత దూషణలకు దూరంగా, సామాజిక న్యాయంపై నిలబడేలా సాగుతుంది. వ్యంగ్యం ఆయన రచనా శైలిలో ప్రధాన సాధనం. ఆనాటి పాలకవర్గాలపై ప్రశ్నలు విసురుతూ, ప్రజల పక్షాన నిలిచే ధైర్యాన్ని ఆయన రచనలు కలిగి ఉండేవి. గుత్తి కథలు సాహిత్యవేత్తలకే కాక, సామాజిక శాస్త్రవేత్తలకు, చరిత్రకారులకు విలువైన పాఠ్య సామగ్రిగా నిలుస్తాయి. శిల్ప పరంగా కాకపోయినా, వాటిలోని జీవం, వాస్తవికత, అభ్యుదయ దృక్పథం వాటిని మేటి కథలుగా నిలబెట్టాయి. కమ్యూనిస్టు భావజాలాన్ని కథా వస్తువుగా మలచిన తొలి తరం కథకుల్లో ఆయన ప్రాముఖ్యం ప్రత్యేకమైనది. 2009, మే 12వ తేదీన ఆయన మృతి చెందినా, ఆయన రచనలు కాలపరిమితిని దాటి సమకాలీనతను పొందినవిగా ఉన్నాయి. ఆయన సాహిత్యం, పాత్రికేయ సేవలు, ఉద్యమాల పట్ల చూపిన నిబద్ధత భావితరాలకు ప్రేరణగా నిలుస్తాయి. కథను ఉద్యమంగా మలిచిన రచయితగా గుత్తి రామకృష్ణ పేరు తెలుగు సాహిత్య చరిత్రలో పదిలంగా నిలిచి పోతుంది.

# మాలలకు న్యాయం జరిగే దాక పోరాటం

## - మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు)జులై 13 :** ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు జరిగిన అన్యాయంపై భవిష్యత్తు కార్యాచరణ లో బాగంగా జులై 28 నుండి ఆగస్టు 23 వరకు జరిగే వివిధ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం లోని జగద్గిరిగుట్ట లో జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం లో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ మరియు రోస్టర్ పాయింట్ల కేటాయింపు లో జరిగిన అన్యాయం పై రాజీలేని పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనలు పాటించకుండా సరైన ఎంపరికల్ డేటా లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల మాలలు విద్య ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని గ్రూప్-3 లో మాలలతో పాటు మరో 25 కులాలకు అన్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రోస్టర్ విధానాన్ని సవరించి ప్రభుత్వం గ్రూప్ 3 లోని కులాలకు న్యాయం జరిగేలా చూడాలని చెన్నయ్య డిమాండ్ చేశారు ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఒక్క ఉద్యోగం కూడా గ్రూప్ త్రీ కి కేటాయించబడలేదంటే మాలలపై ప్రభుత్వం ఏ స్థాయిలో కుట్ర చేసిందో అర్థమవుతుందని ఈ వర్గీకరణ పై న్యాయపోరాటం చేస్తూనే మనం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని చెన్నయ్య పిలుపునిచ్చారు అతిథి గా హాజరైన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన 15% విద్య ఉద్యోగ అవకాశాలలో మాలలను ఐదు శాతానికి పరిమితం చేయడంతో పాటు 22 ,41 వ రోస్టర్ పాయింట్లు కేటాయించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా మాలలను అణచివేసే కుట్ర చేసిందని ,మాలల హక్కుల కోసం రాజ్యాంగ రక్షణ కోసం బాబాసాహెబ్ వారసులమైన మనమే పోరాడాలని బూర్గుల అన్నారు ఇటీవల ప్రకటించిన డెంటల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాల్లో ఎస్సీలకు 10 ఉద్యోగాలు కేటాయిస్తే 15 శాతం లో 5 శాతం గా ఉన్న గ్రూప్ 3 కి మూడు ఉద్యోగాలు దక్కవలసి ఉండగా కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కేటాయించడం జరిగిందని అదేవిధంగా శాతవాహన యూనివర్సిటీలో ఎస్సీలకు 6 ఉద్యోగాలు ప్రకటించగా 5 శాతం గా ఉన్న గ్రూప్ 3 కి రెండు ఉద్యోగాలు రావాల్సి ఉండగా ఒక్క ఉద్యోగం కూడా కేటాయించబడలేదంటే ఇది ఎక్కడి సామాజిక న్యాయమో ముఖ్యమంత్రి మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు వివరించాలని, రోస్టర్ విధానం లోపభూయిష్టంగా కుట్రపూరితంగా ఉందని దీనినిబట్టిఅర్థమవుతుందని బూర్గుల పేర్కొన్నారు ఈ సమావేశం లో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా జగద్గిరి గుట్టకు చెందిన కె. రాజేష్ కు చెన్నయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా రాజేష్ జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు గారిని ఘనంగా సన్మానించటం జరిగింది ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి ఎం సరళ, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి కె.లలిత, స్థానిక మాల మహానాడు నాయకులు దండె సతీష్, డి. రతన్, బండారి సంగారాం, మన్నె సాయికుమార్, కాంబ్లె సురేఖాన్, శ్రీమతి మన్నె బాలిక శ్రీమతి కాంబ్లే ఆమ్రపాలి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**కొడంగల్ (మన వెలుగు) జూలై 13 :** దౌల్తాబాద్ మండల కేంద్రంలో మీది మొసటి శ్రీ పోచమ్మ తల్లి మహోత్సవాలు కన్నుల పండుగగా జరిగింది శ్రీ పోచమ్మ తల్లి భక్తుల ప్రగాఢ విశ్వాసం నమ్మకంతో ఆ అమ్మవారిని కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో బోనాలతో నైవేద్యలతో కోడి పుంజులతో మేక పొట్టేళ్లతో అమ్మవారికి సమర్పించి మొక్కలు తీర్చుకుంటారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాలు గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# బోనం ఎత్తి,మొక్కులు సమర్పించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే



**ఆసిఫాబాద్ (మన వెలుగు) జూలై 13 :** రెబ్బన మండలం వాంకుల గ్రామ మహిళలు కాగజ్‌నగర్ లోని పెద్దవాగు శ్రీ శ్రీ శ్రీ గాంధారి మైసమ్మ దేవాలయంలో జరిగిన పోశమ్మ బోనాల ఉత్సవాలకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వాంకుల గ్రామ మహిళలు, ప్రజలు డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ఆమెకు ఘన స్వాగతం పలికారు. బోనం ఎత్తుకుని వస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వెదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు.అనంతరం ఎమ్మెల్యే అమ్మవారికి బోనంతో మొక్కులు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా, ఎమ్మెల్యే మహిళలతో కలిసి నడుచుకుంటూ వచ్చి అమ్మవారికి బోనం సమర్పించడం విశేషం. ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలు ఆయురారోగ్యాలతో రైతులు, పాడిపంటలు సుబిక్షంగా ఉండాలని కొరుకున్నారు ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమం లో రెబ్బన సింగిల్ విండో చైర్మన్ సంజీవ్, వైస్ చైర్మన్ రంగు మహేష్,తిరుపతి, ఒమాజీ, నాగయ్య, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు రవీందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

## - ఒకరు మృతి.. మరొక్కరి పరిస్థితి విషమం



**మెట్ పల్లి క్రైం (మన వెలుగు) జూలై 13 :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ సమీపంలో ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక ద్విచక్ర వాహనదారుడు ఎగిరి పడి, వేగంగా వస్తున్న ట్రాక్టర్ కింద పడిపోవడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ద్విచక్ర వాహనదారుడికి గాయాలు కావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటి వారి ఆధ్వర్యంలో మొక్కల పంపిణి కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జులై 13 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం లో గాంధీ విగ్రహం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోది భారత ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమం లో భాగంగా ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ (మూగ జయశ్రీ %జజూూ%) సహకారంతో 500 మొక్కల పంపిణీ మరియు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి మరియు బీజేపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డా.ఎస్. మల్లారెడ్డి, గీతామూర్తి,విగ్నేష్,గిరివర్ధన్ రెడ్డి,శేఖర్ యాదవ్, ఎం.ఎస్.వాసు,శివాజీ,నటరాజ్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,విజయాందర్,మణికర , తిరుపతయ్య, శంకర్ నాయక్,సంజీవ్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వీరారెడ్డి,నార్లకంటి ప్రతాప్,చక్రి,జాన్సీ, మహేష్,ప్రవీణ్ గౌడ్, బలరాం,నాగదీప్ గౌడ్,అరవింద్,సతీష్,గంగాధర్,ఎశ్వంత్,పాపయ్య, జానకిరామ్,ప్రసాద్ శర్మ,రమేష్,బాలరాజు, రాజు,నవీన్ రెడ్డి, అంజయ్య, వీరేశం, నాగమణి, పద్మారెడ్డి, కృష్ణవేణి, దీపిక,సోనీ, శ్రావణ్,రవీందర్,శ్రీనివాస్,శ్రీకాంత్,శ్రీను,శ్రవణ్, మూర్తి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తాగేవారు ఇక తప్పించుకోలేరు

## - పోలీసుల చేతికి సరికొత్త ఆయుధం..!



**పినపాక (మన వెలుగు) జులై 13 :**అశ్వాపురం : గంజాయి సేవించేవారు ఇక నుంచి తప్పించుకోలేరు. వారిని పట్టుకునేందుకు పోలీసులకు ఆయుధం చిక్కింది. గంజాయి టెస్ట్ కిడ్స్ అశ్వాపురం పోలీస్ స్టేషన్కు వచ్చేసింది . డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో గంజాయి టెస్టు నిర్వహించి వాటికి బానిసైన వారిని పట్టుకోనున్నారు. గంజాయి తాగేవారు ఇక తప్పించుకోలేరు మండలంలో సమాచారం మేరకు గంజాయి టెస్టింగ్ కిట్ తో నిర్మానుష ప్రాంతాలలో పెట్రోలింగ్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి ఎవరైనా వినియోగించినట్లయితే మూడు రోజుల వరకు కూడా టెస్టింగ్ కిట్ తో తెలుసుకోవడం సాధ్యమవుతుందన్నారు. వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గంజాయి సరఫరా మరియు వినియోగంపై సమాచారం సేకరిస్తున్నామని సరఫరా దారులపై నాన్ బైలబుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తన పై దృష్టి ఉంచాలని ఏదైనా అనుమానం ఉంటే వెంటనే తెలియజేయాలని ఆయన కోరారు. గంజాయి వినియోగం మరియు సరఫరా పై ఎటువంటి సమాచారం ఉన్న అశ్వాపురం ఎస్ హెచ్ ఓ సెల్ నెంబర్ కు గాని డయల్ 100 కి గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా ఈ సమాచారం పూర్తిగా రహస్యంగా ఉంచబడుతుందని తెలిపారు.

# రేవంత్‌రెడ్డీ దమ్ముంటే అసెంబ్లీ పెట్టు


## - మోటార్లు ఆన్ చేస్తే అన్ని రిజర్వాయర్లు నింపొచ్చు

## - మాజీ మంత్రి హరీష్ రావు



**సిద్దిపేట (మన వెలుగు) జూలై 13 :** మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయక సాగర్ నిండిపోతుంది.అలా అన్ని రిజర్వాయర్లు నింపొచ్చు. ఈసారి వర్షాలు పడతలేదు. దీంతో పత్తి చేనులు ఎండిపోయే పరిస్థితి ఉంది. రేవంత్‌రెడ్డి ఏమో మోటర్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నడు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ.. దమ్ము, సత్తా ఉంటే అసెంబ్లీ పెట్టు. నువ్వేం చేసావో, మేమేం చేసామో ఎంతసేపైనా మాట్లాడుకుందాం. కానీ అసెంబ్లీ పెట్టే దమ్ముందా నీకు?' అని ధ్వజమెత్తారు. సిద్దిపేటలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను హరీశ్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహారాష్ట్రలో వర్షాలు పడుతుంటే, గోదావరి నుంచి 8 లక్షల క్యూసెక్కుల నీళ్లు పోతున్నయి.అంటే రోజుకు 80 టీఎంసీల నీళ్లు పోతున్నయి. కళ్ల ముందు నీళ్లు పోతున్నా రేవంత్ రెడ్డి రైతులకు మాత్రం నీళ్లు ఇస్తలేడు. కేవలం స్విచ్ ఒత్తితే నీళ్లు వస్తాయి. నువ్వు ఇస్తావా, లేకపోతే మేము రైతులతో కలిసి స్విచ్ వేయాలా' అని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిపోయిం దని కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నదని, మేడిగడ్డ కూలితే బ్రిడ్జి పైన లారీలు, వాహనాలు ఎలా నడుస్తున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్‌పైన, మాపైన కోసం ఉంటే కేసులు పెట్టుకో కానీ, రైతులు ఏంచేశారు? కాళేశ్వరం ఏం చేసిందని? అని ప్రశ్నించారు. నదీ జలాల సద్వినియో గానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టే ఓ సజీవ సాక్ష్యమని హరీశ్ రావు అన్నారు. ఈ ప్రాజెక్టును ఆన్ చేసినట్లే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి కూడా మోటర్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




**కరీంనగర్ (మన వెలుగు) జూలై 13:** గొల్లపల్లి ప్రశాంత్ రామడుగు మండలం యొక్క ఆదేశాలతో తమ గ్రామా శివారులోని వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా తమ ట్రాక్టర్ నందు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న గజ్జెల రమేష్ డ్రైవర్ అఫ్ ట్రాక్టర్ మరియు ట్రైలర్ బి/నేం. టిఎస్-02-యుసి-8969 నివాసం వన్నారం గ్రామం, రామడుగు మండలం అనునతడిని పట్టుకొని కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్ట్ కు పంపంచడం జరిగిందని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ఒక్కటి ఆగితే..తొమ్మిది సినిమాల నుంచి తీసేశారు



విద్యా బాలన్.. లెజెండరీ స్టేటస్ తెచ్చుకున్న బాలీవుడ్ కథానాయికగా. ఐతే తన పేరు చూస్తే ఆమె తమిళ అమ్మాయి అని అర్థమైపోతుంది. విద్య ఆహార్యం చూసినా దక్షిణాది లుక్ స్పష్టంగా కనిపిస్తుంది. కానీ ఆమె పుట్టి పెరిగింది ముంబయే కావడంతో అక్కడే సినిమాల్లో ప్రయత్నం చేసింది. స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఐతే సౌత్ సినిమాలకు సూటయ్యే కథానాయిక అయినప్పటికీ ఆమె ఇక్కడ పెద్దగా సినిమాలు చేయలేదు. తెలుగులో నందమూరి బాలకృష్ణతో 'యన్.టి.ఆర్', తమిళంలో అజిత్‌తో 'నీర్కొండ పార్వై' లాంటి సినిమాల్లో మాత్రమే కనిపించింది. అది కూడా కెరీర్లో లేటు వయసులో ఆమె ఇక్కడ ఈ చిత్రాలు చేసింది. ఐతే తనకు దక్షిణాది సినిమాల్లో నటించకూడదనేమీ లేదని.. కెరీర్లో ప్రైమ్‌లో ఉండగానే ఇక్కడ అవకాశాల కోసం ప్రయత్నించానని.. కానీ తాను ఖరారైన సినిమాలన్నింటి నుంచి ఒకేసారి తనను తీసేశారని విద్య తాజాగా వెల్లడించింది. గతంలో మోహన్ లాల్‌కు జోడీగా తాను ఒక మలయాళ సినిమాకు సంతకం చేశానని.. కొన్ని రోజులు చిత్రీకరణ కూడా జరిగిందని.. కానీ ఏవో కారణాలతో సినిమా మధ్యలో ఆగిపోయిందని విద్య చెప్పింది. ఐతే ఆ సినిమా ఆగిపోవడానికి తనే కారణం అని, తాను ఐరెన్ లెగ్ అని ప్రచారం చేశారని.. దీని వల్ల తాను అప్పటికే సంతకం చేసిన తొమ్మిది దక్షిణాది చిత్రాల నుంచి తనను తప్పించారని విద్య వెల్లడించింది.

# రాజమౌళి మాత్రమే ఇలా చేయగలరు



బాహుబలి టెన్త్ యానివర్సరిని పురస్కరించుకుని ఇవాళ రీ రిలీజ్ అనౌన్స్ మెంట్ ఇచ్చారు. అయితే రెండు భాగాలను కలిపి ది ఎపిక్ పేరుతో విడుదల చేయనుండటం అంచనాలను ఎక్కడికో తీసుకెళ్తోంది. ఆరు గంటలకు దగ్గరగా ఉన్న కంటెంట్ ని మూడు గంటలకు కుదించడం అనేది పెద్ద సవాల్. పైగా బాహుబలి ది బిగినింగ్, ది కంక్లూజన్ లో అవసరం లేని ఎపిసోడ్లు, అక్కర్లేని పాటలు పెద్దగా ఉండవు. ఒకవేళ రెండు మూడు అనిపించినా మహా అయితే వాటి నిడివి అరగంటలోపే ఉంటుంది. అలాంటిది ఇప్పుడు సగానికి పైగా లెన్త్ కి కోత వేసి ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వడమంటే ఆషామాషి కాదు. రాజమౌళి ప్రస్తుతం ఈ స్పెషల్ వెర్షన్ కోసమే ఒక ఎడిటింగ్ టీమ్ ని పురమాయించారట. అవసరమైన సన్నివేశాలు తీసేయకుండా, అభిమానుల నుంచి కంప్లయింట్ రాకుండా కొత్త బాహుబలి చూస్తున్న ఫీలింగ్ కలిగేలా ఏమేం చేయాలో పూర్తి ఇన్ పుట్స్ ఇస్తూ, క్రమం తప్పకుండా ప్రోగ్రెస్ ని చెక్ చేసుకునే పనిలో ఉన్నారట. మహేష్ బాబు 29 షూటింగ్ కి బ్రేక్ దొరికినప్పుడంతా బాహుబలి ది ఎపిక్ పనులు చూసుకుంటున్నారని తెలిసింది. అక్టోబర్ 31 డేట్ ఇచ్చేశారు కాబట్టి సెప్టెంబర్ లోగా పని పూర్తి చేసుకుని, ఫైనల్ కాపీ చెక్ చేసుకుని సెన్సార్ కు వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా ఒక కొత్త సినిమా తీయడంతో సమానం. ఒకవేళ బాహుబలి ది ఎపిక్ కనక బాక్సాఫీస్ దగ్గర వర్కౌట్ అయితే దీన్ని పెద్ద ఎత్తున వరల్డ్ మార్కెట్ లో రిలీజ్ చేసే ప్లానింగ్ ఉందట. ముఖ్యంగా ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి సినిమాలకు జపాన్, చైనా లాంటి దేశాల్లో డిమాండ్ పెరిగింది. మన దగ్గర జరగలేదు కానీ అక్కడ ట్రిపులార్ డివిడిలు, బ్లూరే డిస్కులు విడుదల చేసేంత క్రేజ్ నెలకొంది. ఇప్పుడు బాహుబలి ది ఎపిక్ కొత్తగా వాళ్ళను మెప్పిస్తే మళ్ళీ కనకవర్షం ఖాయం. ఇప్పుడీ సింగల్ పార్ట్ కోసం ప్రత్యేక మార్కెటింగ్ ప్లాన్ సిద్ధమవుతోందట. ప్రభాస్, అనుష్క, రానాతో పాటు మెయిన్ క్యాస్టింగ్ అందరితో ప్యాన్ ఇండియా ప్రమోషన్లు చేసే ఆలోచనలో రాజమౌళి ఉన్నారని టాక్.

# ప్యారడైజ్ వెనక్కు తగ్గడం లేదు



న్యాచురల్ స్టార్ నాని కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ది ప్యారడైజ్ షూటింగ్ ఊపందుకుంది. ఆ మధ్య పలు కారణాల వల్ల చిన్న బ్రేక్ ఇచ్చినప్పటికీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల స్పీడ్ పెంచేశాడు. వచ్చే ఏడాది మార్చి 26 విడుదల తేదీ మారొచ్చనే వార్తల నేపథ్యంలో ఇవాళ లాంచ్ చేసిన విలన్ రాఘవ్ జుయల్ టీజర్ లో మరోసారి డేట్ ని స్పష్టంగా పేర్కొంటూ క్లారిటీ ఇవ్వడంతో నాని ఫ్యాన్స్ హమ్మయ్య అనుకుంటున్నారు. కేవలం ఒక రోజు గ్యాప్ తో రామ్ చరణ్ పెద్ది మార్చి 27 రానుండటంతో ఈ క్లాష్ గురించి ఇండస్ట్రీలోనే కాదు సాధారణ ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది. ఇంకా చాలా టైం ఉంది కాబట్టి ఆలోగా ఏమైనా జరగొచ్చనే తరహాలో ఇంకో ఆరేడు నెలలు ఆగితే కానీ ఏ విషయం నిర్ధారణగా చెప్పలేం. గత కొన్నేళ్లలో ముందు చెప్పిన తేదీకి కట్టుబడ్డ ప్యాన్ ఇండియా మూవీ ఒక్కటి కూడా టాలీవుడ్ లో లేదు. కనీసం రెండు మూడు వాయిదాలు లేనిదే నిర్మాతలు హీరోలు ముందుకెళ్లడం లేదు. కానీ ది ప్యారడైజ్ అలా కాదు. అనౌన్స్ మెంట్ వీడియోలో ముందు స్లాట్ బుక్ చేసుకుంది. ఆ తర్వాత రామ్ చరణ్ పెద్ది లైన్ లోకి వచ్చింది. ఒకవేళ పరస్పరం తలపడాల్సి వస్తే రెండూ బాగుంటే బ్లాక్ బస్టరవుతాయనే నమ్మకాన్ని హిట్ 3 ఇంటర్వ్యూలలో నాని వ్యక్తం చేయడం చూశాం. హీరోకు ధీటుగా విలన్ పాత్రను డిజైన్ చేసిన శ్రీకాంత్ ఓదెల ఈసారి రాఘవ్ జ్యూయెల్ ని క్రూరమైన పెత్తందారీ పాత్రలో చాలా ఇంటెన్స్ గా చూపించబోతున్నాడట. కిల్ లో కిల్లర్ గా అదరగొట్టిన రాఘవ్ కు ఇది పెద్ద బ్రేక్ కానుంది. ఎందుకంటే ప్యారడైజ్ హిట్ అయితే తెలుగులో మంచి అవకాశాలు దక్కించుకోవచ్చు. ఇప్పటిదాకా టాలీవుడ్ తెరమీద రాని షాకింగ్ క్యారెక్టరైజేషన్ ని నానికి రాసుకున్న శ్రీకాంత్ ఓదెల దాన్ని తెరమీద ఎలా చూపిస్తాడనే ఎగ్జైట్ మెంట్ అభిమానుల్లో ఫుల్లుగా ఉంది. చిరంజీవితో చేయబోయే తన నెక్స్ట్ మూవీకి ఇది బలమైన పునాది వేయాలనే కసితో శ్రీకాంత్ ఓ రేంజ్ లో ప్యారడైజ్ ని తీస్తున్నాడట.

# తండ్రి బాటలోనే నాగ చైతన్యా..?

ఫ్లాపుల పరంపరకు తెరదించుతూ 'తండేల్' మూవీతో ఉపశమనాన్ని అందుకున్నాడు అక్కినేని నాగచైతన్య. ఈ సినిమా గురించి రిలీజ్ ముంగిట టీం చెప్పిన స్థాయిలో అద్భుతాలు జరిగిపోకున్నా.. ఉన్నంతలో మంచి ఫలితాన్నే అందుకుంది. దీంతో హమ్మయ్య అనుకున్న చైతూ.. తన తర్వాతి చిత్రానికి ఉత్సాహంగా సిద్ధమయ్యాడు. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతూ.. ఒక భారీ మిస్టిక్ థ్రిల్లర్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్లో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ మధ్యలో ఉంది. దీని తర్వాత చైతూ నటించే సినిమా గురించి ఇప్పుడు ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. అతను ఓ తమిళ దర్శకుడితో జట్టు కట్టబోతున్నట్లు సమాచారం. అతనే.. పి.ఎస్.మిత్రన్. తమిళంలో థ్రిల్లర్ చిత్రాలకు పేరుపడ్డాడు మిత్రన్. ఇప్పటిదాకా అతను తీసినవన్నీ థ్రిల్లర్ సినిమాలే. విశాల్ హీరోగా తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ 'ఇరింబు తిరై' (తెలుగులో అభిమన్యుడు) చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు మిత్రన్. ఆ తర్వాత శివ కార్తికేయన్‌తో తీసిన 'శక్తి' సినిమా కూడా హిట్ అయింది. ఆపై కార్తితో అతను చేసిన 'సర్దార్' ఇంకా పెద్ద హిట్ అయింది. ప్రస్తుతం మిత్రన్.. కార్తితోనే 'సర్దార్-2' చేస్తున్నాడు. దీపావళికి ఆ సినిమా రిలీజ్ కాబోతోంది. మిత్రన్ తెలుగులో సినిమా చేస్తాడని ఇంతకుముందే వార్తలు వచ్చాయి. ఇప్పుడు చైతూతో అతను సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. తన శైలికి తగ్గట్లే థ్రిల్లర్ కథను చేయాలని అనుకుంటున్నాడట. అది పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కే అవకాశాలున్నాయి. ప్రస్తుతం చైతూ తండ్రి నాగార్జున సైతం రా.కార్తీక్ అనే తమిళ దర్శకుడితో సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాడు. త్వరలోనే ఆ సినిమా మొదలు కాబోతోంది.

# బుల్లితెరపై సర్ప్రైజ్ ఇచ్చిన తండేల్



హిట్టు కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్న నాగచైతన్యకు తండేల్ రూపంలో సూపర్ సక్సెస్ దక్కడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. ఫిబ్రవరిలో రిలీజైన ఈ ఎమోషనల్ ఎంటర్ టైనర్ చైతుకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచి మార్కెట్ ని నిలబెట్టింది. మరీ ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే స్థాయిలో కాకపోయినా డ్రైగా అనిపించే ఫిబ్రవరిలో అంత విజయం సాధించడం విశేషమే. అయితే అసలు ట్విస్టు ఇది కాదు. తండేల్ హోమ్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ అయ్యిందని చెప్పడానికి శాటిలైట్ టిఆర్పి రేటింగ్ నిదర్శనంగా నిలుస్తోంది. నిజానికి ఇంత రెస్పాన్స్ బహుశా ఫ్యాన్స్ ఊహించి ఉండరు.టీవీ వర్గాల రిపోర్ట్స్ ప్రకారం తండేల్ టెలివిజన్ ప్రీమియర్ 10.32 రేటింగ్ తెచ్చుకుంది. ఈ సంవత్సరం ఇలా డబుల్ డిజిటల్ తెచ్చుకున్న సినిమాలు రెండే. సంక్రాంతికి వస్తున్నాం 15.92 తో అగ్ర స్థానంలో ఉండగా పుష్ప 2 ది రూల్ 12.61 తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఇప్పుడు తండేల్ మూడో స్థానం తీసుకుంది. వెంకటేష్, బన్నీ సినిమాలతో పోలిస్తే చైతు మూవీ థియేట్రికల్ గా భీభత్సంగా ఆడలేదు. కానీ చిన్నితెరపై మాత్రం వాటితో పోటీ పడే స్థాయిలో పెర్ఫార్మ్ చేసింది. సముద్రం బ్యాక్ డ్రాప్, చైతన్య సాయిపల్లవిల జంట, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెరసి రీచ్ ఎక్కువ వచ్చేందుకు దోహదపడ్డాయి. ఒకపక్క శాటిలైట్ మార్కెట్ అంతకంతా పడిపోతోందని నిర్మాతలు టెన్షన్ పడుతున్న ట్రెండ్ లో తండేల్ కొచ్చిన నెంబర్లు ఉత్సాహాన్ని ఇచ్చేవే. కాకపోతే అన్ని సినిమాలకు ఇలాంటి ఫలితాలు ఆశించలేం. ఓటిటిలో నెల రోజులకే కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు వస్తున్న నేపథ్యంలో యాడ్స్ తో కూడిన ప్రసారాన్ని చూసేందుకు ఎక్కువ శాతం ప్రేక్షకులు మొగ్గు చూపడం లేదు.

# 14 రోజులు పరుగులు పెట్టాల్సిందే



హరిహర వీరమల్లు విడుదల ముంచుకు వస్తోంది. సరిగ్గా ఇంకో రెండు వారాల్లో పవన్ కళ్యాణ్ స్క్రీన్ మీదకు రాబోతున్నాడు. ఫ్యాన్స్ ఎగ్జైట్ మెంట్ సంగతేమో కానీ ప్రమోషన్ల పరంగా ఇంకాస్త స్పీడ్ పెంచాల్సిన అవసరం కనిపిస్తోంది. అభిమానుల అంచనాలు ఎలా ఉన్నా కామన్ పబ్లిక్ కి దీన్ని మరింత చేరువ చేయాలి. ఎంత పవర్ స్టార్ మూవీ అయినా సరే పబ్లిసిటీని మరీ తేలిగ్గా తీసుకోవడానికి లేదు. పెంచిన టికెట్ రేట్లతో మొదటి వారం రోజులు థియేటర్లు హౌస్ ఫుల్ కావాలంటే ఫ్యాన్స్ సరిపోరు. సాధారణ ప్రేక్షకుల మద్దతు అవసరం. అందులోనూ ఆలస్యం వల్ల హైప్ తగ్గిపోయిన టైంలో ఇది చాలా కీలకం.బిజినెస్ వ్యవహారాలు, థియేటర్ల పంచాయితీలు, ఇంటర్వ్యూలు గట్రా వ్యవహారాలతో బిజీగా ఉన్న నిర్మాత ఏఎం రత్నం ఫలితం మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. రీ రికార్డింగ్ ఇంకా పూర్తయ్యిందో లేదో క్లారిటీ లేదు. కీరవాణి తండ్రి శివశక్తిదత్తా అనారోగ్యంతో కన్ను మూయడంతో ఎంత లేదన్నా రెండు మూడు రోజులు బ్రేక్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇది ఒకరకంగా ఒత్తిడి పెంచేదే. ఒకటి మినహాయించి పాటలు మరీ అద్భుతం చేయకపోవడంతో ఇప్పుడు ఆశలన్నీ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మీదే ఉన్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్ రేంజ్ లో ఉండాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అలా అయితేనే ఎలివేషన్లు పండుతాయి. బాక్సాఫీస్ దగ్గర చాలా గ్యాప్ ఉంది. కుబేర తర్వాత ఏ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. కన్నప్ప కూడా ఫైనల్ గా చేతులు ఎత్తేసింది. తమ్ముడు గురించి చెప్పాల్సిన పని లేదు. ఓ భామ అయ్యో రామా, 100 లాంటివి ఏదో వండర్స్ చేస్తాయనే నమ్మకం లేదు కానీ డీసెంట్ టాక్ వచ్చినా చాలు ఎంతో కొంత ఫీడింగ్ కు ఉపయోగపడతాయి. ముఖ్యంగా సుహాస్ సినిమాకు టాక్ బాగుంటే వారం పది రోజులు నెట్టుకొస్తాడు. ఆరు నెలల తర్వాత వస్తున్న టయర్1 హీరో సినిమా కావడంతో హరిహర వీరమల్లు మీద డిస్ట్రిబ్యూటర్లు పెద్ద పందేలు కాస్తున్నారు. వాళ్ళ నమ్మకాన్ని నిలబెట్టుకుంటే రికార్డుల వర్షమే. చూడాలి మరి ఏం చేస్తుందో.

# ఊహించని థ్రిల్లింగ్ అంశాలతో..



రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేస్తున్న రూరల్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కొత్తపల్లో ఒకప్పుడు'. కేరాఫ్ కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాల నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. గురువారం ఈ సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. సావిత్రిని లోకల్ రికార్డ్ డ్యాన్స్ స్టూడియో ఓనర్ రామకృష్ణ ప్రేమిస్తాడు. ఒక రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. రామకృష్ణ చాలా ఉత్సాహంగా వెళ్తాడు. కానీ ప్రేమకథ ఇక్కడ షాకింగ్ మలుపు తిరుగుతుంది. అతని జీవితాన్ని గందరగోళంలోకి నెట్టివేస్తుంది. ఆ క్షణం నుండి ఊహించని మలుపులతో ఒక మిస్టీరియస్ డివైన్ ఎమెంట్ తెరపైకి రావడం చాలా ఆసక్తికరంగా ఉంది. గురుకిరణ్ బతులా రాసిన ఈ కథ ఊహించని థ్రిల్లింగ్ అంశాలతో చిత్రానికి ప్రత్యేకమైన ఫ్లేవర్‌ని తీసుకొచ్చింది. ప్రవీణ పరుచూరి సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. కీలకమైన పాత్రను కూడా పోషించారు. పాటలను మణి శర్మ స్వరపరిచారు. ఈ నెల 18న ఈ సినిమా విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

# భిన్న కాన్సెప్ట్‌తో 'మార్షల్'



సత్యం సుందరం'తో అలరించిన హీరో కార్తీ ఇప్పుడు విమర్శకుల ప్రశంసలు పొందిన 'తానక్కారన్' చిత్ర డైరెక్టర్ తమిజ్‌తో తన 29వ చిత్రాన్ని చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు. ఇషాన్ సక్సేనా సహ నిర్మాత. కార్తీని ఇంటెన్స్‌గా ప్రెజెంట్ చేసిన అద్భుతమైన పోస్టర్‌తో మేకర్స్ ఈరోజు 'మార్షల్' అనే టైటిల్‌ను రిలీజ్ చేశారు. గురువారం పూజా కార్యక్రమంతో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా కార్తీ నటించిన గత చిత్రాలతో పోలిస్తే చాలా భిన్నంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. సత్యరాజ్, ప్రభు, లాల్, జాన్ కొక్కెన్, ఈశ్వరి రావు, మురళీ శర్మ ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయి సాంకేతిక, నిర్మాణ విలువలతో భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: తమిజా, సంగీతం: సాయి అభ్యంకర్, డీవోపీ: సత్యన్ సూర్యన్, ఎడిటర్: ఫిలోమిన్ రాజ్, ప్రొడక్షన్ డిజైనర్: అరుణ్ వెంజరమూడు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# ఆ సమయంలో భార్య ఫోన్ చేసినా లిఫ్ట్ చేయను



కవలం మాటలతోనే కాకుండా, బుమ్రా తన బౌలింగ్‌తోనూ అదరగొట్టాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ గౌరవ సూచిక బోర్డుపై తన పేరును లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించిన 14వ భారత బౌలర్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన వల్లే ఇంగ్లాండ్‌ను 387 పరుగులకు కట్టడి చేయగలిగారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో తన అద్భుతమైన బౌలింగ్‌తో ఐదు వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీసిన భారత పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా, మైదానం బయట కూడా తన చమత్కారంతో వార్తల్లో నిలిచాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అతను చేసిన ఒక సరదా వ్యాఖ్య ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టు రెండో రోజు ఆట ముగిసిన తర్వాత జస్ప్రీత్ బుమ్రా మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. విలేకరులు అడుగుతున్న ప్రశ్నలకు సీరియస్‌గా సమాధానాలు ఇస్తున్న సమయంలో, అక్కడే ఉన్న ఒక విలేకరి ఫోన్ రింగ్ అవ్వడం మొదలైంది. దీంతో ఒక్కసారిగా అందరి దృష్టి అటువైపు మళ్లింది. ఆ సమయంలో బుమ్రా ఏమాత్రం తడుముకోకుండా, "ఎవరి భార్యో కాల్ చేస్తోంది. నేను మాత్రం ఫోన్ తీయను" అని నవ్వుతూ చమత్కరించాడు. అతని ఆకస్మిక స్పందనకు, చమత్కారానికి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఉన్నవారంతా ఒక్కసారిగా నవ్వేశారు. ఈ సరదా సన్నివేశానికి సంబంధించిన వీడియో క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు బుమ్రా సమయస్ఫూర్తిని, హాస్య చతురతను ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. కేవలం మాటలతోనే కాకుండా, బుమ్రా తన బౌలింగ్‌తోనూ అదరగొట్టాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ గౌరవ సూచిక బోర్డుపై తన పేరును లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించిన 14వ భారత బౌలర్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన వల్లే ఇంగ్లాండ్‌ను 387 పరుగులకు కట్టడి చేయగలిగారు. ఒకవైపు తన పదునైన బంతులతో ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తూనే, మరోవైపు ఇలాంటి సరదా సంఘటనలతో అభిమానులను అలరించడం బుమ్రాకే చెల్లింది. ఈ సంఘటనతో "సీరియస్ బౌలర్" వెనుక ఒక "సరదా మనిషి" కూడా ఉన్నాడని మరోసారి నిరూపితమైంది.

# ఇంగ్లండ్‌లో గంభీర్ షాకింగ్ డెసిషన్..



భారత్, ఇంగ్లాండ్ మధ్య సిరీస్‌లో చివరి టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఓవల్ మైదానంలో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఓవల్ మ్యాచ్‌లో ప్రదర్శన ఇవ్వకపోతే, వారు మళ్లీ టీం ఇండియా టెస్ట్ జెర్సీని పొందడం కష్టమనిపిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. సిరీస్‌లోని మూడవ టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ మైదానంలో జరుగుతోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టులోని సీనియర్ ఆటగాళ్లకు జట్టులో స్థానం కల్పించాడు. కానీ, ఈ ఆటగాళ్లు తమ ప్రదర్శనతో ఎంతో నిరాశపరిచారు. టీమిండియా, ఇంగ్లాండ్ మధ్య సిరీస్‌లో చివరి టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఓవల్ మైదానంలో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఓవల్ మ్యాచ్‌లో ప్రదర్శన ఇవ్వకపోతే, వారు మళ్లీ టీం ఇండియా టెస్ట్ జెర్సీని పొందడం కష్టమనిపిస్తుంది. శార్దూల్ ఠాకూర్: టీమిండియా ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ చివరిసారిగా 2023 సంవత్సరంలో టెస్టుల్లో ఆడే అవకాశం పొందాడు. అప్పటి నుంచి అతను నిరంతరం జట్టుకు దూరంగా ఉన్నాడు. కానీ, ఇప్పుడు అతనికి ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తిరిగి వచ్చే అవకాశం లభించింది. లీడ్స్ మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లోనే శార్దూల్ ఠాకూర్‌కు ఆడే అవకాశం లభించింది. అక్కడ అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయడంలో విజయం సాధించాడు. ఆ తర్వాత ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో అతన్ని జట్టు నుంచి తొలగించారు. ఇప్పుడు సిరీస్ చివరి మ్యాచ్‌లో ఓవల్ మైదానంలో అతనికి అవకాశం లభించకపోతే, టెస్ట్‌లలో 33 ఏళ్ల ఆటగాడి కెరీర్ ముగిసిపోవచ్చు. శార్దూల్ ఇప్పటివరకు టీమిండియా తరపున 12 టెస్ట్ మ్యాచ్‌ల్లో 336 పరుగులు, 33 వికెట్లు పడగొట్టాడు. కరుణ్ నాయర్: భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన సిరీస్‌లో, కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం లభించింది. అలాగే, కోచ్ గౌతమ్ గంభీర్ ఇప్పటివరకు జట్టు టెస్టుల్లో ఆడే అవకాశం ఇచ్చాడు. కానీ, లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ టెస్టుల్లో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. లీడ్స్‌లో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో అతను 0 పరుగులకే ఔటయ్యాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో కూడా ఆటగాడి బ్యాట్ పని చేయలేదు. ఇప్పుడు లార్డ్స్ పిచ్‌పై అతను ఎలా రాణిస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. కరుణ్ నాయర్ టీం ఇండియా తరపున 8 టెస్టుల్లో 451 పరుగులు చేశాడు.2. కరుణ్ నాయర్: భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన సిరీస్‌లో, కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం లభించింది. అలాగే, కోచ్ గౌతమ్ గంభీర్ ఇప్పటివరకు జట్టు టెస్టుల్లో ఆడే అవకాశం ఇచ్చాడు. కానీ, లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ టెస్టుల్లో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. లీడ్స్‌లో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో అతను 0 పరుగులకే ఔటయ్యాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో కూడా ఆటగాడి బ్యాట్ పని చేయలేదు. ఇప్పుడు లార్డ్స్ పిచ్‌పై అతను ఎలా రాణిస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. కరుణ్ నాయర్ టీం ఇండియా తరపున 8 టెస్టుల్లో 451 పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా: టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఇంగ్లాండ్‌పై అనుకున్నంతగా రాణించలేకపోతున్నాడు. లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ రెండింటిలోనూ జడేజా ఒక్కో వికెట్ పడగొట్టాడు. లీడ్స్ మైదానంలో అతను బ్యాట్‌తో రాణించలేకపోయాడు. అయితే, అతను ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండు ఇన్నింగ్స్‌లలోనూ హాఫ్ సెంచరీలు చేశాడు. కానీ, ఓవల్‌లో అతను బాగా రాణించలేకపోతే, ఆ ఆటగాడికి మళ్లీ జట్టులో అవకాశం లభించడం కష్టమే అనిపిస్తుంది. అతను టీమిండియా తరపున 82 మ్యాచ్‌ల్లో 325 వికెట్లు పడగొట్టాడు. 3564 పరుగులు చేశాడు. ఈ కాలంలో 4 సెంచరీలు, 24 అర్ధ సెంచరీలు చేశాడు.

# టైటిల్ పోరుకు స్పెయిన్ స్టార్



స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ వింబుల్డన్‌లో ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరుకున్నాడు. వింబుల్డన్‌లో వరుసగా 20వ మ్యాచ్‌లో గెలుపొందిన డిఫెండింగ్ చాంపియన్.. హ్యాట్రిక్ టైటిల్‌కు రంగం సిద్ధం చేసుకున్నాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)పై కార్లోస్ అల్కరాస్ 6-4, 5-7, 6-3, 7-6(8-6)తో విజయం సాధించాడు. సుమారు మూడు గంటల పాటు సాగిన సెమీస్ సమరంలో నాల్గో సీడ్ అమెరికన్.. యంగ్ స్పెయిన్ బుల్‌ను నిలువరించటంలో తేలిపోయాడు. 2023, 2024లో వింబుల్డన్ చాంపియన్‌గా నిలిచిన కార్లోస్ అల్కరాస్.. ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుని హ్యాట్రిక్ టైటిల్‌పై కన్నేశాడు. వరల్డ్ నం.1 జానిక్ సినర్ (ఇటలీ), టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ (సెర్బియా) తలపడుతున్న సెమీఫైనల్ విజేతతో కార్లోస్ అల్కరాస్ ఫైనల్లో పోటీపడనున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌లో అసమాన విజయంతో వింబుల్డన్‌కు వచ్చిన కార్లోస్ అల్కరాస్ పచ్చికపై ప్రతాపం చూపిస్తున్నాడు. వింబుల్డన్‌లో వరుసగా 20వ మ్యాచ్‌లో గెలుపొందిన అల్కరాస్.. ఐదో సీడ్, అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్‌ను చిత్తు చేశాడు. టేలర్ ఫ్రిట్జ్ నాలుగు సెట్లలోనే చేతులెత్తేసినా.. అల్కరాస్‌కు మంచి పోటీ ఇచ్చాడు. 19 ఏస్‌లు కొట్టిన టేలర్ ఫ్రిట్జ్ 44 విన్నర్లు సాధించాడు. అల్కరాస్ 13 ఏస్‌లు, 58 విన్నర్లతో మెరిశాడు. నాలుగు సెట్లలో అల్కరాస్ సర్వ్‌ను టేలర్ ఒక్కసారే బ్రేక్ చేయగా.. స్పెయిన్ బుల్ ఆ పనిమూడు సార్లు చేశాడు. నాల్గో సెట్ టైబ్రేకర్‌కు దారితీయగా.. 8-6తో పైచేయి సాధించిన అల్కరాస్ ఐదో సెట్ అవసరం లేకుండానే ఫైనల్‌కు చేరుకున్నాడు. పాయింట్ల పరంగా 122-112తో అల్కరాస్ ఆధిపత్యం చూపించాడు.

# స్ట్రీట్ క్రికెట్‌కు కూడా సరిపోడేమో, బెస్ట్ ఫ్రెండ్ అని ఛాన్స్ ఇస్తే..



లార్డ్స్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ ప్లేయింగ్-11లో, ఒక ఆటగాడికి బాగా రాణించకపోయినా ఆడే అవకాశం లభించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఐపీఎల్‌లో తన కెప్టెన్సీలో ఆడిన ఓ ప్లేయర్‌కు ఛాన్సిచ్చాడు. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో మూడో మ్యాచ్ లార్డ్స్ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో కూడా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తనకు ఇష్టమైన ఆటగాడికి జట్టులో స్థానం కల్పించాడు. ఈ ఆటగాడి ప్రదర్శన చూసిన తర్వాత, ఆ ఆటగాడికి టీం ఇండియాలో అవకాశం రావడం కష్టమని తెలుస్తోంది. కానీ, ఇలాంటి పేవలమైన ఫాం తర్వాత కూడా ఆ ప్లేయర్ టీం ఇండియా ప్లేయింగ్-11లో ఆడే అవకాశం పొందుతున్నాడు. కెప్టెన్ గిల్ అతనికి నిరంతరం తన జట్టులో అవకాశం ఇస్తున్నాడు. లార్డ్స్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ ప్లేయింగ్-11లో, ఒక ఆటగాడికి బాగా రాణించకపోయినా ఆడే అవకాశం లభించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఐపీఎల్‌లో తన కెప్టెన్సీలో ఆడిన వాషింగ్టన్ సుందర్‌కు జట్టులో నిరంతర అవకాశాలు అందిస్తున్నాడు. కానీ, అతని ప్రదర్శనపై నిరంతరం ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో అతనికి బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అవకాశం లభించింది. కానీ, అతను రెండింటిలోనూ అద్భుతంగా రాణించలేకపోయాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో టీం ఇండియా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఆ తర్వాత, ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్-11లో స్థానం కల్పించాడు. కానీ, అతను బ్యాటింగ్, బంతితో బాగా రాణించలేకపోయాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 42 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 12 నాటౌట్‌గా నిలిచాడు. ఈ సంవత్సరం ఐపీఎల్‌లో శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా ఉన్న గుజరాత్ టైటాన్స్‌లో అతను సభ్యుడిగా ఉన్నాడు. ఈ ఆటగాడు 6 మ్యాచ్‌ల్లో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీసుకొని 133 పరుగులు మాత్రమే చేశాడు. వాషింగ్టన్ సుందర్ కెరీర్ గురించి చెప్పాలంటే, అతనికి మూడు ఫార్మాట్లలో ఆడే అవకాశం లభించింది. ఇప్పటివరకు, అతను టీం ఇండియా తరపున 10 టెస్టులు, 23 వన్డేలు, 54 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో 26 వికెట్లు, వన్డేలలో 24, టీ20లలో 48 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో టెస్టులలో 523 పరుగులు, వన్డేలలో 329, టీ20లలో 193 పరుగులు చేశాడు. అదే సమయంలో, అతనికి ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అతను ఐపీఎల్‌లో 511 పరుగులు, 39 వికెట్లు పడగొట్టాడు.

# మహిళల జట్టుఘన విజయం



ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత మహిళలజట్టు అదరగొట్టింది. ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ కైవసం చేసుకొని హర్మన్‌ప్రీత్ సేన రికార్డు నెలకొల్పింది. ఐదు టి20ల సిరీస్‌లో భాగంగా బుధవారం రాత్రి ఇంగ్లండ్‌తో జరిగిన నాల్గో టి20లో భారతజట్టు ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3-1 తేడాతో టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేయగా.. అనంతరం భారతజట్టు 17ఓవర్లలో కేవలం 4వికెట్లు కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. తొలుత అమన్‌జ్యోత్ కౌర్‌కి తోడు తెలుగమ్మాయి శ్రీచరణి కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. మరోవైపు దీప్తి శర్మ, అరుంధతిరెడ్డి, రాధా యాదవ్ కూడా చెలరేగి బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్ జట్టు స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. సోఫియా డంక్లీ(22), బెల్మాంట్(20), ఆలిస్ కాప్సే(18) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. భారత బౌలర్లలో రాధా యాదవ్, శ్రీచరణికి రెండేసి, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. ఛేదనలో భాగంగా స్మృతి మంధాన(32), షఫాలీ వర్మ(31) కలిసి తొలి వికెట్‌కు 56పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత హర్మన్‌ప్రీత్, రోడ్రిగ్స్ కలిసి గెలుపు తీరాలకు చేర్చారు రోడ్రిగ్స్(24నాటౌట్), హర్మన్‌ప్రీత్ కౌర్(26) బ్యాటింగ్‌లో రాణించారు. అమంజోత్ కౌర్ రనౌట్ కాగా.. రీచా ఘోష్ మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించింది. ఇంగ్లండ్ బౌలర్లలో షార్లెట్ డీన్, సోఫీ ఎక్లెస్టోన్, ఇస్సీ వాంగ్ తలో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రాధా యాదవ్‌కు లభించగా.. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా 12న ఐదో, చివరి టి20 మ్యాచ్ జరగనుంది.

# డీమార్ట్‌లో తెగ షాపింగ్ చేస్తున్నారా...?




డీ మార్ట్‌లో డిస్కౌంట్లు ఎక్కువగా ఉన్నాయని తెగ షాపింగ్ చేస్తున్నారా.? అయితే కొంచెం ఆగండి. ఈ వార్త చదివేయండి. ఈ ఒక్క పని చేస్తే.. డిస్కౌంట్లు కంటే ఎక్కువగా డబ్బు ఆదా చేయవచ్చు. డీమార్ట్.. బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువులు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1o1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే.. ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి. డీమార్ట్‌లో ఆఫర్లు ఉన్నాయ్ కదా అని.. ఎగబడి కొనే బదులు.. డీమార్ట్ షేర్స్‌ను మీరు కొంటే.. డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. అదెలా అని అనుకుంటున్నారా.. ప్రస్తుతం డీమార్ట్(అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్) షేర్ రూ. 4070.20గా ఉంది. గత వారం రోజుల్లో అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితలు కారణంగా ఈ షేర్ ధర డ్రాప్ అవుతోంది. సుమారు రూ. 213.90 మేరకు తగ్గింది. మీరు ఈ షేర్‌లో ఇన్వెస్ట్ చేస్తే.. కేవలం ఆరు నెలలలోనే డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. ప్రస్తుతం షేర్ వాల్యూ డౌన్‌సైడ్ ఉన్నప్పటికీ.. కచ్చితంగా వచ్చే ఆరు నెలలలో ఇది మళ్లీ పెద్ద బుల్ రన్ ఇవ్వడం ఖాయం. అలాగే క్యూఒన్ ఫలితాలు వచ్చాక.. షేర్ కచ్చితంగా దూసుకుపోతుందని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఈ షేర్ 52 వీక్ హై నుంచి ప్రస్తుతం డౌన్ ట్రెండ్‌లో ట్రేడ్ అవుతోంది. కానీ మరో ఆరు నెలల్లోనే సరికొత్త 52 వీక్ హై టచ్ అవ్వడం ఖాయం అని చెబుతున్నారు. డీమార్ట్ గత 52 వీక్ హై 5484.85గా ఉంది.

# 8 బీమా కంపెనీలకు ఐఆర్‌డీఏఐ ఝలక్

ఆరోగ్య బీమా పాలసీల సెటిల్‌మెంట్స్ లోపాలపై బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ఎనిమిది బీమా కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ కంపెనీలన్నీ క్లెయిమ్స్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి గత ఏడాది మే నెలలో తాము జారీ చేసిన 'హెల్త్ ఇన్సూరెన్స్ మాస్టర్ సర్క్యులర్' నిబంధనలు తుంగలో తొక్కాయని పేర్కొంది. ప్రైవేట్ రంగంలోని నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, మణిపాల్‌సిగ్మా హెల్త్ ఇన్సూరెన్స్, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ లొంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో పాటు ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీకి కూడా ఈ నోటీసులు అందాయి. వచ్చే వారం చర్చ: ఈ నోటీసులకు ఇప్పటి వరకు ఐసీఐసీఐ లొంబార్డ్, న్యూ ఇండియా అష్యూరెన్స్ మాత్రమే సమాధానం ఇచ్చాయి. మిగతా కంపెనీలు ఇంకా సమాధానం ఇవ్వాల్సి ఉంది. వచ్చే వారం జరిగే ఐఆర్‌డీఏఐ బోర్డు సమావేశంలో ఈ అంశం చర్చకు రానుంది. బీమా కంపెనీలు ఇచ్చిన సమాధానాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారు. జరిమానాలు లేదా పాలసీదారులకు వడ్డీతో సహా క్లెయిమ్స్ రిఫండ్ చేయమని ఆదేశించే అవకాశం ఉందని భావిస్తున్నారు

# ఈ రైతులకు షాకివ్వనున్న కేంద్రం

## ఇక వీరికి పీఎం కిసాన్ స్కీమ్ రాదు




మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహారిని సందర్శించవచ్చు. అదే రోజున ఆయన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడతను విడుదల చేసే అవకాశం ఉంది.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ( పిఎం కిసాన్ సమ్మాన్ నిధి) లబ్ధిదారులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది అతి త్వరలో రైతుల ఖాతాలకు బదిలీ అవుతుంది. కానీ ఈ విడత డబ్బును పొందడానికి, రైతులు కొన్ని ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద, అర్హత కలిగిన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000 సహాయం అందుతుంది. ఈ మొత్తాన్ని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మూడు సమాన వాయిదాలలో నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు చేరుతుంది. ప్రభుత్వం సోషల్ మీడియాలో 'రైతుల భవిష్యత్తు సురక్షితంగా ఉంది. భారతదేశ వ్యవసాయం సంపన్నంగా ఉంది. ప్రధానమంత్రి కిసాన్ 20వ విడతను పొందడానికి ఈరోజే కొన్ని ముఖ్యమైన పనులను పూర్తి చేయండి' అని పేర్కొంది. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి పిఎం కిసాన్ పోర్టల్ లేదా సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఎలక్ట్రానిక్ కెవైసి చేయించుకోవడం అవసరం. ఆధార్‌ను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయండి: మీ ఆధార్ నంబర్‌ను మీ యాక్టివ్ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయాలి. అది లింక్ చేయకపోతే, డబ్బు బదిలీ కాదు. బ్యాంక్ ఖాతా వివరాలను తనిఖీ చేయండి: బ్యాంక్ ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ వంటి వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయండి. తప్పుడు సమాచారం లావాదేవీ విఫలం కావడానికి కారణం కావచ్చు. భూమి రికార్డులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించండి: మీ భూమి రికార్డులలో ఏదైనా లోపం ఉంటే లేదా పత్రాలు అసంపూర్ణంగా ఉంటే, వెంటనే స్థానిక అధికారులను సంప్రదించి సరిదిద్దుకోండి, లేకుంటే అర్హత రద్దు కావచ్చు. లబ్ధిదారుని స్థితిని తనిఖీ చేయండి: ఞఞఞ.జూఎెఆఖఅ.న్ర్తశీజ.ఱఅ ని సందర్శించడం ద్వారా మీరు మీ అర్హత స్థితి, మునుపటి వాయిదాల గురించి సమాచారం, దరఖాస్తు స్థితిని తనిఖీ చేయవచ్చు. మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి: మీ మొబైల్ నంబర్ పాతదైతే మీకు ఒపిటి, ఇతర హెచ్చరికలు రావు. అందుకే మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి. మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహారిని సందర్శించవచ్చు.

# దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీకి

## - రూ.1,345 కోట్లతో ప్రత్యేక నిధి



దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల ఉత్పత్తికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం ముందుకు వచ్చే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు రూ. 1,345 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామి ఈ విషయం ప్రకటించారు. రాష్ట్రాలతో చర్చించిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పెడతామని ఆయన చెప్పారు. అయితే రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీకి రెండు కంపెనీలను మాత్రమే ఎంపిక చేయనున్నట్టు కుమార స్వామి తెలిపారు. రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తి, వాటిని శుద్ధి చేయడం, శుద్ధి చేసిన ఖనిజాల నుంచి తుది ఉత్పత్తులైన రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీ వరకు అన్ని దశల్లోనూ కంపెనీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటికే వినియోగించి పారేసిన రేర్ ఎర్త్ మాగ్నెట్లను కరిగించి ఆ భస్మంతో మాగ్నెట్లను తయారు చేసేలా కంపెనీలను ప్రోత్సహించడం తమ లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది. ఆటోమొబైల్, కంప్యూటర్ చిప్స్, విండ్ టర్బైన్స్‌లో రేర్ ఎర్త్ మాగ్నెట్లు కీలకం. ప్రస్తుతం ఈ మాగ్నెట్ల ఉత్పత్తిలో చైనాదే హవా. ప్రపంచ ఉత్పత్తిలో 90 శాతం చైనాలోనే కేంద్రీకృతమైంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి చైనా మన దేశానికి వీటి ఎగుమతులను నిలిపివేసింది. దీంతో దేశీయ ఆటోమొబైల్ కంపెనీలు ముఖ్యంగా విద్యుత్ వాహనాల కంపెనీలు వీటి సరఫరా కోసం అరిచి గగ్గోలు పెడుతున్నాయి. అయినా చైనా నుంచి ఉలుకూ పలుకు లేదు. ప్రత్యామ్నాయాలు చూద్దామన్నా పెద్దగా ఫలించడం లేదు. దీంతో సొంత కాళ్లపై నిలబడడం తప్ప వేరే మార్గం లేదని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. అందులో భాగంగానే దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల ఉత్పత్తికి ముందుకు వచ్చే కంపెనీలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. సరుకుల రవాణ రంగంలో విద్యుత్ బ్యాటరీలతో పనిచేసే ట్రక్కులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద రూ.500 కోట్లతో ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ పథకం కింద ఒక్కో ఎలక్ట్రిక్ ట్రక్కు కొనుగోలుపై రూ.9.6 లక్షల వరకు ప్రత్యేక డిస్కౌంట్ లభిస్తుందని కుమార స్వామి ప్రకటించారు. అయితే ఈ డిస్కౌంట్‌ను ట్రక్కు కొనుగోలుదారునికి కాకుండా వాటిని తయారు చేసే కంపెనీలకు ఇస్తామన్నారు.

# వాల్‌నట్స్ తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్ని లాభాలో..!



రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి. వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యం అంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ లు డయాబెటిస్, బరువు తగ్గించడం, ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలక ప్రాత పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినటం వల్ల కలిగే మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. వాల్‌నట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వాల్‌నట్స్‌లో ఒమెగా-3 ఫ్యాటి యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. వాల్‌నట్‌లలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరచడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడతాయి. రోజు రెండు వాల్‌నట్స్ తినటం వల్ల దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వాల్‌నట్‌లు ఫైబర్, ప్రోటీన్‌లకు గొప్ప మూలం, ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి.

# ఆన్‌లైన్‌లో ఓటర్ ఐడీ కార్డును ఎలా డౌన్‌లోడ్ చేయాలి..?




ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు ఇ-ఇపిఐసి (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంకా డౌన్‌లోడ్ చేసుకోలేదా? ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, డౌన్‌లోడ్ చేసుకోవడం ఒకటే ప్రక్రియ. దీని కోసం మీరు సైబర్ కేఫ్‌కి, మీ సేవా, ఆన్‌లైన్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఓటరు కార్డు లేకపోవడంతో చాలాసార్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మీకు ఓటర్ ఐడి లేకపోతే మీరు మీ ఓటు వేయలేరు. కానీ ఇప్పుడు మీరు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు ఇ-ఇపిఐసి (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి ప్రక్రియను తెలుసుకోండి. ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయడమే కాకుండా, మీరు డిజిలాకర్‌లో మీ ఓటర్ ఐడిని కూడా అప్‌లోడ్ చేయవచ్చు. ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవడానికి ముందుగా భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ జశీవతీజూశీతీఝశ్రీ.వఎఱ.న్ర్తశీజ.ఱఅ, ష్ట్రజూం://శీశ్రీ.వఎఱ.న్ర్తశీజ.ఱఅ/వ-వజూఱఎ కి వెళ్లండి . దీని కోసం ఖచ్చితంగా ఎన్‌విఎస్‌పి పోర్టల్‌లో ఖాతాను సృష్టించండి. ఇక్కడ అవసరమైన వివరాలను పూరించడం ద్వారా మీరు లాగిన్ చేయవచ్చు. ఇప్పుడు మీ ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డ్ నంబర్‌ను నమోదు చేయండి. ఇది కాకుండా ఫారమ్ రిఫరెన్స్ నంబర్‌ను నమోదు చేసి, రాష్ట్రాన్ని ఎంచుకోండి.

# భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు

## ఫీచర్స్ మామూలుగా లేవుగా..



ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ విఎస్ఎఫ్ (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. విఎల్ఎఫ్ మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో విఎల్ఎఫ్ టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్-బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి. భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా విఎల్ఎఫ్ భారతదేశానికి తీసుకువస్తోంది. విఎల్ఎఫ్ మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాంద్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై-పెర్ఫార్మెన్స్ స్ట్రీట్‌ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్‌లు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చబుల్ ఎబిఎస్ వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5-అంగుళాల విఎల్ఎఫ్ డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది లిక్విడ్-కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు.

# బీపీ, డయాబెటిస్ ఉన్నవారు

## అరటిపండ్లు తింటే ఏమవుతుంది..?



రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? డయాబెటిస్ అనేది ఒక జీవక్రియ రుగ్మత, దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే బాధితులకు అది తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. మనం ఏం తిన్నా, తాగినా, మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ అనే హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. కానీ, డయాబెటిస్ వచ్చినప్పుడు, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా పెరుగుతుంది. అయితే, బీపీ, షుగర్ బాధితులు అరటి పండు తింటే ఏమౌతుందో తెలుసా..? రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం..మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు వీలైనంత వరకు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. కానీ అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కానీ వాటిని తినడానికి ఒక మార్గం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీకు డయాబెటిస్ ఉంటే రోజుకు ఒక అరటిపండు తినవచ్చు. అయితే, అరటిపండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకోవడం మంచిది. అరటిపండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ 51. ఇతర తక్కువ +× మూలాలు లేదా ప్రోటీన్ వనరులతో వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. ఇది కాకుండా, ఎక్కువగా పండిన అరటిపండ్లను తినకుండా ఉండండి.